బాబు మోసాలను చెప్పడమే లక్ష్యం


ఉప్పుటూరులో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో నాయకులు


పూసపాడు గ్రామంలో ప్రజలకు క్యూఆర్ కోడ్ వివరిస్తున్న నాయకులు

పర్చూరు(చినగంజాం): చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయడమే 'బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ' ముఖ్య ఉద్దేశం అని పర్చూరు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కఠారి అప్పారావు అన్నారు. వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ఉప్పుటూరు, వీరన్నపాలెం, పోతుకట్ల గ్రామాల్లో కార్యక్రమాన్ని కఠారి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈప్రభుత్వం, గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు తదితర అంశాలను వివరించాలని ఆయన తెలియజేశారు. అనంతరం మూడు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి ఆయా కుటుంబ సభ్యులకు బాబు మోసాలను ఇచ్చిన హామీలను, వాటిని నెరవేర్చని విధానాలను వారికి వివరించారు. పార్టీ అధిష్టానం పంపించిన క్యూఆర్ కోడ్‌ను ఫోన్‌లో తెరచి వాటిని వీక్షించే విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు యద్దనపూడి హరిప్రసాద్, కోట శ్రీనివాసరావు, ముప్పాళ్ల రాఘవయ్య, వైఎస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, కట్టా రత్నరాజు, ఉప్పుటూరు సర్పంచ్ తిరుమలేశ్వరరావు, కంచనపల్లి రమేష్, జంగా అనిల్, దాసరి వెంకటరావు, కొల్లా శ్రీహరి, ఎంపీటీసీ షేక్ కరిముల్లా, లంకాశివ తదితరులు పాల్గొన్నారు.

పూసపాడులో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ

ఇంకొల్లు(చినగంజాం): కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలందరూ తెలుసుకోవాలని ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పక్షంలో సాధారణ ఎన్నికలలో కూటమికి తగిన బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పూసపాడు గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ చిన్ని పూర్ణారావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సయ్యద్ లతీఫ్, షంషుద్దీన్, గుంటూరు శ్రీను, శ్రీరాములు, కరుణాకర్‌రావు, ప్రభుదాసు, భవనం హరేరామిరెడ్డి, బండారు జక్రయ్య, బదుగు సతీష్, నూనె వెంకట సుబ్బయ్య, ఉసురుపాటి సుబ్బారావు, నల్లమల ప్రభుదాసు, రాఘవరావు, బాగ్యరాజు, మాణిక్యరావు, అనిల్, సునీల్, ఆనంద్, జొన్నలగడ్డ ఎలీషా, భవనం వెంకట సుబ్బారెడ్డి, సుభాని తదితరులు పాల్గొన్నారు.


చీరాలలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

పర్చూరు నియోజకవర్గంలో..

చినగంజాం: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయని తీరును ప్రజలకు వివరిద్దాం అని మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి మండలంలోని రాజుబంగారుపాలెం, కొత్తపాలెం గ్రామ పంచాయతీలలోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వ హామీలను అమలు చేయని తీరును వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మేడికొండ సునీల్, కొల్లాటి ఏడుకొండలు, కార్యదర్శి సూర్యనారాయణరెడ్డి, జీ ఉమాశంకర్‌రెడ్డి, అమరా శ్రీనివాసరావు, వాటుపల్లి రాములు, పఠాన్ సైదా, వాటంబేటి శ్రీరాములు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించడంలో చంద్రబాబు అందెవేసిన చేయి..

చీరాల: ప్రజలను మోసగించడంలో చంద్రబాబు ఘనుడని, అమలు కాని హామీలు గుప్పించి వాటిని అమలు పరచకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు యాతం మేరిబాబు అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని 33వ వార్డులో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఎవరూ విస్మరించరన్నారు. పెన్షన్ నగదును పెంపు చేశామని అందించామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు తొలగించిన పెన్షన్ల సంగతి మాట్లాడడం లేదన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రచారం హోరెత్తించి సంవత్సరం తర్వాత అందించారని, అది కూడా కొంత మందికి అందలేదన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఎన్నికల ముందు ఎన్నో పథకాలు ప్రకటించి ఎన్నికల తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో యువత, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, బీసీలను ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సుపరిపాలన పేరుతో ప్రజల వద్దకు వెళ్లి అన్ని అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారం చేపట్టాలని కూటమి నాయకులు ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చారన్నారు. క్యూ ఆర్ కోడ్‌ను ఫోన్లలో స్కాన్ చేసి చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలు ఇవ్వకపోవడం వలన ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నారో వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సుపరిపాలన అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం చంద్రబాబు మోసాలను తెలియజేసే క్యూర్ కోడ్ కలిగిన పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు బత్తుల అనిల్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు డి.శేషగిరి, 33వ వార్డు నాయకులు ఇన్నయ్య, జంగా ప్రేమ్‌కుమార్, తేళ్ల రాంబాబు, పోతురాజు, చక్రవర్తి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సాంబిరెడ్డి సేవలు మరువలేనివి


నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అద్దంకి రూరల్: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మండలంలోని రామాయపాలెం మాజీ సర్పంచ్ ఉప్పలూరి సాంబిరెడ్డి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం చినహనిమిరెడ్డి సోదరులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు సోమవారం సాంబిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈసందర్భంగా సాంబిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కాటాలను రెన్యువల్ చేయించుకోవాలి

చీరాల టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి వ్యాపారస్తుడు విధిగా వారి తూకం (కాటాలను) ఏడాదికి ఒకసారి రెన్యువల్ చేయించుకుని వ్యాపార కార్యకలాపాలు చేసుకోవాలని తూనికలు, కొలతలుశాఖ చీరాల ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు సూచించారు. సోమవారం మండలంలోని ఈపురుపాలెం, దేవాంగపురి గ్రామాల్లోని కూరగాయల మార్కెట్లు, పండ్ల దుకాణాల్లో కాటాల రెన్యువల్స్‌ను పరిశీలించారు. ఏడుగురు వ్యాపారులు తమ కాటాలను రెన్యువల్ చేయించుకోకుండా వ్యాపారాలు చేస్తుండటంతో వారిపై కేసులు నమోదు చేశారు.

ఆన్‌కాల్ డ్రైవర్లకు దరఖాస్తుల ఆహ్వానం

అద్దంకి రూరల్: అద్దంకి డిపోలో ఆన్‌కాల్ డ్రైవర్లుగా పనిచేయటానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని డిపో మేనేజర్ బీ. రామ్మోహనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హెవీ లైసెన్స్ కలిగి ఉండి 18 నెలల హెవీ వెహికిల్ నడిపిన అనుభవం కలిగి ఉండాలన్నారు. పదో తరగతి పాసై ఉండి, 59 సంవత్సరాలోపు కలిగి ఉండాలన్నారు. మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలన్నారు. వివరాలకు 73828 88201, 99592 25708 నంబర్లను సంప్రదించాలన్నారు.

పీ-4తో పేద కుటుంబాలకు దన్ను

చీరాల టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అధికారులు అందరూ పీ-4 సర్వేను త్వరగా పూర్తి చేసి వివరాలను త్వరగా అందించాలని చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖర్ నాయుడు సూచించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో పీ-4పై నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డులు, చీరాల మండలంలోని 15 పంచాయతీలు, వేటపాలెంలోని 9 గ్రామ పంచాయతీల్లో నిరుపేదల వివరాలు, దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చే వారి వివరాలు, తదితర సర్వే జాబితాలపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్, ఇతర శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

స్కాలర్‌షిప్‌ల పంపిణీ

వేటపాలెం: పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీరాలకు చెందిన రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు సోమవారం స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా సమితి సెక్రటరీ వీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తి ఉండి బాగా రాణిస్తూ ఉన్న నిరుద విద్యార్థులకు ప్రతి ఏడాది స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎంపిక చేసిన విద్యార్థుల్లో ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మూడు నెల పాటు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తలమల దీప్తి, బుద్ధి మోహన్‌రావు, బుద్ధి ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు.

ఆలయ భూములకు కౌలువేలం

బల్లికురవ: మండలంలోని కొమ్మినేనివారిపాలెం, వైదన గ్రామాల్లోని ఆలయాలకు సంబంధించిన భూములకు బుధవారం కౌలు వేలం ఆలయాల వద్ద నిర్వహిస్తున్నట్లు ఈవో కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కెవీ పాలెం గ్రామంలోని చంద్రశేఖరస్వామి ఆలయం భూములు 20.65 ఎకరాలకు కౌలు వేలం నిర్వహిస్తున్నామని, ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చని ఈవో చెప్పారు.

ఆకట్టుకున్న కోలాటం

బల్లికురవ: ఆధ్యాత్మికంపై గ్రామాల్లోని యువత మహిళలు ఆకర్షితులవుతున్నారు. గ్రామ గ్రామాన 30 నుంచి 40 మంది టీంగా ఏర్పడి కోలాటం నేర్చుకుని రెండు తెలుగు రాష్ట్రాలో జరిగే పండుగలు, పర్వదినాలు వేడుకల్లో ప్రదర్శనలు చేస్తూ హిందూ ధర్మం ఆచార వ్యవహారాలను తెలియజేస్తున్నారు. నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన 40 మంది యువతీ యువకులు టీంగా ఏర్పడి స్థానిక పోలేరమ్మ ఆలయ సమీపంలో నెలరోజులుగా అద్దంకికి చెందిన బ్రహ్మయ్య మాస్టార్ పర్యవేక్షణ కోలాటం నేర్చుకున్నారు. గత నాలుగేళ్లుగా మండలంలోని 18 గ్రామాలు టీంలు ఏర్పాటుతో ప్రదర్శనలిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.

బడికి వస్తారా.. రారా !


విద్యార్థులను ఆటోలో ఎక్కించుకొని తీసుకెళ్తున్న టీచర్లు

పర్చూరు(చినగంజాం): పర్చూరు మండలం అడుసుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పర్చూరు ఇందిరా కాలనీ విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు గైర్హాజరవుతున్నారు. ఇందిరా కాలనీలోని 12 మంది విద్యార్థులు పాఠశాలకు రాకపోగా ఇంటి వద్దే ఆటలాడుకుంటూ, వీధుల్లో సంచరిస్తూ కనిపిస్తున్నారు. దాంతో విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు శీరం శ్రీనివాసరావు, గోపతోటి రవిలు కాలనీకి వెళ్లి వెంటబెట్టుకొని ఆటోలో ఎక్కించుకొని పాఠశాలకు తీసుకొని వెళ్లారు.

ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

జే.పంగులూరు: గ్రామాల్లో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు పెరిగిపోతున్నాయని.. పేదలను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్న వీరి ఆగడాలను తక్షణమే అరికట్టి తమను కాపాడాలని కోరుతూ మండలంలోని బైటమంజులూరు గ్రామ పేదలు కోరారు. ఈ మేరకు సోమవారం మండల తహసీల్దార్ పీ సింగారావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసీల్దార్ పై అధికారులకు తెలియజేస్తానని, ఎస్సై వినోద్‌బాబుతో ఫోన్లో మాట్లాడి ఫైనాన్స్ కంపెనీల యజమానుల ఆగడాలను అరికట్టేందుకు సహకరించాలని కోరారు. సీపీఎం నాయకులు రామారావు, మల్లారెడ్డి పాల్గొన్నారు.